# భారత్ మయన్మార్ ల మధ్య విదేశాంగ శాఖ సంప్రదింపులు

జులై 23, 2014

భారత్ మయన్మార్ ల మధ్య 14 వ రౌండ్ విదేశాంగ శాఖ సంప్రదింపులు న్యూ ఢిల్లీ లో 23 జులై 2014 న జరిగినవి. భారత డెలిగేషన్ కు విదేశాంగ కార్యదర్శి, శ్రీమతి సుజాత సింగ్ నేతృత్వం వహించగా, మయన్మార్ డెలిగేషన్ కు మయన్మార్ ఉప విదేశాంగ శాఖ మంత్రి యు థంట్ క్యావ్ నేతృత్వం వహించారు.

రెండు దేశాల మధ్య ఇరువురు పంచుకున్న చారిత్రాత్మక, జాతి పరమైన, సాంస్కృతిక మరియు అధ్యాత్మిక బంధాల నుండి వెలువడిన గట్టి స్నేహపూర్వక సంబంధాలు వున్నవి.  చర్చలలో ఇరు పక్షాలు ద్వైపాక్షిక సంబంధాలలోని అన్నీ అంశాలను మరియు ముఖ్యమైన అంతర్జాతీయ అంశాలను సమీక్షించారు.  రాజనీతి, పార్లమెంటరీ సంబంధాలు, భద్రత, వ్యాపారము మరియు పెట్టుబడులు, అభివృద్ధి సహకారము మరియు సామర్ధ్య పెంపుదల, కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి, శక్తి, సంస్కృతి మరియు ఇరు ప్రజల మధ్య బంధాలు వంటి అంశాలను ఈ సమావేశములో చర్చించారు.

రెండు దేశాల మధ్య వున్న స్నేహ పూర్వక బంధాలపై రెండు బృందాల నాయకులు తృప్తి వ్యక్తం చేశారు.  రానున్న ఉన్నత స్థాయి పర్యటనల కై  – ఆగష్టు 2014 లో EAS/ARF మంత్రి స్థాయి సమావేశము లో పాల్గొనుటకు భారత విదేశాంగ మంత్రి నే ప్యి టా (మయన్మార్) కు చేయనున్న పర్యటన మరియు నవంబర్ 2014 లో EAS/ASEAN-India శిఖర సమ్మేళనము కొరకు భారత ప్రధాన మంత్రి మయన్మార్ లో చేయనున్న పర్యటన – ఇరు పక్షాలు ఎదురు చూస్తున్నాయన్నారు..

మయన్మార్ ఉప విదేశాంగ శాఖ మంత్రి భారత విదేశాంగ మంత్రి ని కలిశారు మరియు మయన్మార్ లో పర్యటించవలసిందిగా మయన్మార్ విదేశాంగ మంత్రి ఇచ్చిన ఆహ్వానాన్ని ఆమెకు అందచేశారు.

న్యూ ఢిల్లీ

జులై 23, 2014